విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 26, నవంబర్ 2022

కార్మికుల అభ్యున్నతే ఏఐటీయూసీ ధ్యేయం

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : కర్షక,కార్మికుల అభ్యున్నతి ఏఐటీయూసీ ప్రధాన ధ్యేయ మని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి సుంకయ్య అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని సాయి ఆడిటోరియం నందు కొలిమిగుండ్ల మండల ఏఐటీయూసీ నూతన కమిటీని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ రంగనాయుడు, సహాయ కార్యదర్శిఎస్ బాబా ఫక్రుద్దీన్, సుంకయ్యలఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సమావేశంలో సుంకయ్య మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని తెలిపారు.కార్మికుల సమస్యలపై నిరంతర పోరాటం చేస్తున్నది ఏఐటీ అన్నారు.అందరూ ఐక్యంగా ఉండి హక్కుల సాధనకు కృషి చేయాలన్నారు.కేంద్రం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల వలన కార్మికుల బతుకులు ఛిద్రమవుతున్నాయన్నారు.ఆశ,అంగన వాడి మిడ్ డే మీల్స్, కావెంజర్స్ కార్మికులకు కనీస వేతనాలు కూడా అందడం లేదని తెలిపారు. కార్మికుల హక్కుల సాధనకు ఏఐటీయూసీ అన్నివేళలా అండగా ఉంటుందని తెలిపారు. కేరళలోని అలపూజలో డిసెంబర్ 16నుండి 20వరకు జరిగే ఏఐటియు సి మహాసభలను జయప్రదం చేయాలన్నారు.

ఏఐటీయూసీ మండల నూతన కమిటీ ఎన్నిక : మండల గౌరవ అధ్యక్షులుగా డి బాలకృష్ణ, అధ్యక్షులుగా కె. శివయ్య, ఉపాధ్యక్షులు శీను, రాధమ్మ, జి రవి, ఎస్. శంకర మ్మ,ప్రధాన కార్యదర్శిగా జి.రామకృష్ణ, సహాయ కార్యదర్శిలుగా లక్ష్మీదేవి, శారద, వెంకటయ్య, కొండమ్మ,కోశాధికారిగాలక్ష్మీ గురమ్మ, సభ్యులుగా ఎం రామ కృష్ణ,పెద్దయ్య, జి రాముడు, పి శీను,మహేష్,కంబగిరి స్వామిలను అనుకున్నారు.

మంచినీటికి ఇబ్బందులు పడుతున్న ప్రజలు

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల పట్టణ శివారు ప్రాంతమైన నందమూరి నగర్‌లోని జండా మాన్ ఎదురుగా ఉన్న శివాలయం వెనుక భాగాన 38వ వార్డు వీధులలో ప్రజలు మంచినీటికి ఇబ్బందులకు గురవుతున్నారని సీపీఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డికి వినతిపత్రం అందచేసి ట్లు శుక్రవారం సీపీఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ తెలిపారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షులు భూమని శ్రీనివాసులు, నందమూరి నగర్ సీపీఐ శాఖ కార్యదర్శి హుస్సేన్ సా, కాలనీవాసులు బాదుల్లా, అబ్దుల్ రహీం, సలీం, అబ్దుల్ కలాం పాల్గొన్నారు. పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ మాట్లా డుతూ నందమూరినగర్ ఏర్పడి 40 సంవత్సరములు కావస్తున్న కూడా ఈ ప్రాంతంలో ఇప్పటికీ మంచినీటికి ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఒక వారంలో కనీసం అంటే రెండు, మూడు రోజులు ఏదో ఒక చోట పైపులు లీకేజ్ అంటూ సమాధానం చెబుతూ ఉంటారని, కుళాయిలకు నీరు వదిలినప్పుడు బురదతో కలుషితమై నీరు కుళాయిలకు రావడం జరుగుతుందని, ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్, వాటర్ వర్క్ డీఈలు ఇక్కడి సమస్యలను పరిష్కరించి మంచినీటిని సరఫరా చేయాలన్నారు.

దేశం భవిష్యత్తు మహిళలపై ఆధారపడింది

విశాలాంధ్ర - బనగానపల్లి : ప్రపంచంలో ని దేశముల భవిష్యత్తు మహిళల శక్తి యుక్తులపై ఆధారపడి ఉన్నదని మండల విద్యాధికారిణి స్వరూప పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆక్సిలియం పాఠశాల విద్యార్థినులు ఆడపిల్లలను రక్షించండి అనే నినాదంతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఎంఈఓ స్వరూప మాట్లాడుతూ ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ తమ శక్తి సమర్థ్యలను నిరూ పించుకుంటున్నారన్నారు. మహిళలు బాధ్యతలు చేపట్టిన సంస్థలు అగ్రగామిగా సేవలు అందిస్తున్నాయని తెలిపారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందాలన్నదే వైకాపా ప్రభుత్వ ధ్యేయమని ఆళ్లగడ్డ శాసనసభ్యులు గంగుల బిజేంద్రరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షు లు గజ్జల రాఘవేంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో శాసనసభ్యులు గంగుల బిజేంద్రరెడ్డి ముఖ్య అతిధి;గా పాల్గొన్నారు. ముందుగా మండల ంలో ఆయా శాఖలలో జరుగుతున్న అభివృద్ధి పనులకు సంబంధించి సంబంధిత అధికా రులు సర్వసభ్య సమావేశంలో వివరించడం జరిగింది. శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి మాట్లాడుతూ మండలంలో జగనన్న గృహ నిర్మాణాలపై అధికారులు దృష్టి సారించి గృహ నిర్మాణ పనులను వేగవంతం చేయాలన్నారు. ఎంపిపి గజ్జల రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే చొరవతో మండలంలోని గ్రామాలలో సంక్షేమ అభివృద్ధికి సంబంధించి నిధులు మంజూరు అయ్యాయని పూర్తి చేయాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. స్థానిక గ్రామ సచివాలయ అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు అందరూ కలిసికట్టుగా పనిచేసి ఎక్కడైనా సమస్యలు ఉంటే పరిష్కరించి ప్రతి గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లేలా కృషి చేయాలన్నారు. ప్రతి గ్రామంలోనూ పారిశుధ్యం పై దృష్టి సారించాలన్నారు గృహాలు మంజూరైన లబ్ధిదారులు త్వరగా ఇల్లు నిర్మించుకునేలా అధికారులు వారికి అవగాహన కల్పించి ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తయ్యేలా చూడాలన్నారు. ఈ సర్వసభ్య సమావేశంలో ఎంపిడిఓ సుబ్బారెడ్డి, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ రవీంద్ర ప్రసాద్, ఉప మండల అధ్యక్షులు నాసారి ప్రసాద్, కొలిమి దాదాపీర్, జడ్పిటిసి లక్ష్మీదేవమ్మ, గృహ నిర్మాణ శాఖ డిఈ నాగరాజు, ఏఈ నరసింహ, ఉపాధి ఏపీఓ గణేష్, ట్రాన్స్ కో ఏఈ కంబగిరి, ఎంఈఓ శోభా వివేకవతి, పంచాయతీ రాజ్ ఏఈ కమాల్ భాష, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రామకృష్ణనాయక్, వ్యవసాయ శాఖ ఏఈ కిషోర్ రెడ్డి, కెసి కెనాల్ ఏఈ రమేష్, వసతి గృహ వార్డెన్లు అబ్దుల్ ఖాదర్, సురేష్, వెలుగు ఏపిఎం రామశేఖర్ రెడ్డితో పాటు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

శ్రీశైలం పీఠాధిపతికి ఘనంగా స్వాగతం

విశాలాంధ్ర - నందికొట్కూరు : శ్రీశైల ధర్మరక్షణలో భాగంగా శ్రీశైల ఖ్యాతి ప్రపంచానికి చాటుతూ ప్రకృతి వ్యవ సాయం, పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన నిర్వహిస్తూ దాదాపు 650 కిలోమీటర్లు సాగుతున్న మహా పాదయాత్ర గురువారం రాత్రి నందికొట్కూరు పట్టణానికి చేరుకుంది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి పట్టణ ప్రజలు శ్రీశైల పీఠాధిపతి డాక్టర్ చెన్న సిద్ధ రామ పండితారాధ్య శివ చార్య స్వామికి ఘనంగా స్వాగతం పలికారు. శుక్రవారం ఉదయం మున్సిపల్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, కమిషనర్ కిషోర్ ఆధ్వర్యంలో పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయం ఆవరణంలో, శ్లోక పాఠశాలలో స్వామివారు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆత్మకూరు రోడ్ లోని జమ్మి చెట్టు,శమీ వృక్షం దగ్గర మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమానికి పట్టణ ప్రజలు వేలాదిగ తరలి రావడం జరిగింది.శ్రీశైలం పీఠాధిపతి స్వామివారు శ్రీశైలానికి పాదయాత్ర కొనసాగించారు. శ్రీశైల జగద్గురు మహా పాదయాత్ర నందికొట్కూరు సేవా సమితి వారు కాలూరి శివప్రసాద్, బీటెక్ రాజు, సూది రెడ్డి శ్రీధర్ రెడ్డి, బద్దుల శ్రీకాంత్, సూది రెడ్డి రమేష్ రెడ్డి, చింత విజ్జి, భక్తులు పాల్గొన్నారు.

కార్తీక మాసం సందర్భంగా రూ.34.88 లక్షల ఆదాయం

విశాలాంధ్ర - బనగానపల్లె : బనగానపల్లె మండలం ఎర్రమల కొండల్లో వెలసిన ప్రముఖ శైవ క్షేత్రమైన యాగంటి ఉమామహేశ్వర దేవస్థానానికి కార్తీక మాసోత్సవం సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకోవడంతో రూ. 34, 88,338 లక్షల ఆదాయం లభించినట్లు ఆలయ ఈవో చంద్రశేఖర్ రెడ్డి, చైర్మన్ బుచ్చిరెడ్డి పేర్కొన్నారు. గత నెల 26 నుంచి కార్తీక మాసోత్సవాలు ప్రారంభమై ఈనెల 23తో ముగిశాయని వారు పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా క్షేత్రానికి సుమారు లక్షల మందికి పైగా భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారని వారు తెలిపారు.ఉత్సవాల నిర్వహణకు సంబంధించి బనగానపల్లె,పాణ్యం ఎమ్మెల్యేలు కాటసాని రామిరెడ్డి, కాటసాని రాంభూపాల్ రెడ్డిలు ఎంతో సహకారం అందించారని వారికి కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్థిక సహాయం అందజేసిన మున్సిపల్ వైస్ చైర్మన్

విశాలాంధ్ర - నందికొట్కూరు : పట్టణంలోని 25వ వార్డుకు చెందిన జిలాన్ భాష గత రాత్రి తీవ్ర అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న నందికొట్కూరు మున్సిపల్ వైస్ చైర్మన్ మొల్ల రబ్బాని ఎనిమిదవ వార్డు ఇన్చార్జ్ శాలిభాషలు శుక్రవారం మృతుడు కుటుంబ సభ్యులను పరామర్శించారు. అబ్బానీ గ్రూప్స్ తరపున వైస్ చైర్మన్ మొల్ల రబ్బాని మృతి చెందిన జిలాని భాష కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. వీరితోపాటు అబ్బాస్ రియాజ్, చాంద్ బాషా, ఇమ్రాన్, వైఎస్ఆర్సి పి సోషల్ మీడియా కోఆర్డినేటర్ పసుల శ్రీనివాసులు నాయుడు, మోహన్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అందించడమే జగనన్న ధ్యేయం

విశాలాంధ్ర - చాగలమర్రి : అర్హులైన ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ముఖ్యమంత్రి జగనన్న ధ్యేయ మని ఆళ్ళగడ్డ శాసన సభ్యులు గంగుల భిజేంద్రారెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని ఆవులపల్లె,రాంపల్లె గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యాక్రమాన్ని ఆయన నిర్వహించి ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలు లబ్ధిపొందిన వివరాల పత్రాలను అందజేసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి బాబులాల్,మండల కన్వీనర్ కుమార్‌రెడ్డి,ఎంపిపి వీరభద్రుడు, సర్పంచ్ ప్రతాప్‌రెడ్డి,ఎంపిటీసిలు బేబమ్మ,పత్తినారాయణ,లక్ష్మిరెడ్డి,నరసింహులు, పక్కీర్‌రెడ్డి, రమణయ్య,వెంకట నారాయణ,శ్రీరాములు,రాంపల్లె రఘునాథ రెడ్డి, రామక్రిష్ణ,సుబ్బరాయుడు,నరసింహ,మహబూబ్‌వలి, ఉపసర్పంచ్ సోహెల్, తహసీల్దారు విజయ్ కుమార్,ఎంపిడీఓ చంద్రశేఖర్,డిఈ నరసింహులు,ఎంఈఓ అనురాధ,ఏఓ రంగనేతాజీ,హెఓ నరేష్ కుమార్ రెడ్డి ఏఈలు కొండారెడ్డి, జగ్గయ్య,షాజహాన్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుశీల,ఏపిఓ నిర్మల,సింగిల్ విండో అధ్యక్షుడు దస్తగిరి,సాగు నీటి సంఘ అధ్యక్షుడు అధ్యక్షులు శేసు రమేష్, నాయకులు నాగేశ్వర రావు యాదవ్,నారాయణరెడ్డి,వెంకటేశ్వర రెడ్డి, జగదీశ్వర రెడ్డి పంచాయతి కార్యదర్శి సబియా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రారంభమైన తైక్వాండో పోటీలు

విశాలాంధ్ర - నంద్యాల : ఇండియన్ టైక్వాండో ఫెడరేషన్ కు అనుబంధంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా తైక్వాండో అసోసియేషన్ నిర్వహణలో శుక్రవారం నంద్యాల రామకృష్ణ పీజీ కళాశాల శ్రీ కాశిరెడ్డి నాయన ఇండోర్ స్టేడియంలో రెండవ రాష్ట్ర స్థాయి తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి.కర్నూలు జిల్లా టైక్వాండో అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ అధ్యక్షతన, ఆంధ్రప్రదేశ్ టైక్వాండో సంఘం ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి నిర్వహణలో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో నంద్యాల ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, పురపాలక చైర్పర్సన్ మాబున్నీసా, రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి 2వ రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలను ప్రారంభించారు.సెంట్రల్ కాటన్ బోర్డు మాజీ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, నంద్యాల మున్సిపల్ వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పాంషావలి, బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర్, ప్రముఖ టైక్వాండో క్రీడాకారులు నాగూర్‌బాబు,ప్రముఖ తైక్వాండోక్రీడాకారినిభువన,షానవాజ్ పాల్గొన్నారు.

రాజన్న పాలన అందిస్తున్న జగనన్న

విశాలాంధ్ర - నంద్యాల : పట్టణంలోని ఒకటవ వార్డు సంగపేట పటాన్ పేటలో 62 వరోజు గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పాల్గొన్నారు. వార్డులో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. అలాగే ప్రజలు కూడా జగన్మోహన్ రెడ్డి తన తండ్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి అందించిన పాలన కంటే రెండు అడుగులు ముందుకు వేసి ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన అందిస్తున్నారని మా ఆశీస్సులు ఎల్లప్పుడూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్నకుంటాయని ప్రజలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఈషాక్ బాషా, మున్సిపల్ చైర్ పర్సన్ మాబునిసా, కమిషనర్ రవిచంద్ర రెడ్డి, వైస్ చైర్మన్స్ గంగిశెట్టి శ్రీధర్, పాంశావలి, బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, మాజీ కౌన్సిలర్స్ మునయ్య, కన్నమ్మ వైఎస్ఆర్సిపి నాయకులు ఎర్రన్న బాబు శేఖర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే మా ధ్యేయం

విశాలాంధ్ర - డోన్ : మండలంలోని గ్రామాలను అభివృద్దే మా ధ్యేయమని ఎంపిపి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం డోన్ ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశంఎంపిడివో శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మంత్రి రాజారెడ్డి ఆధ్వర్యంలో మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. ప్రతి గ్రామంలో అన్నిరకాల అభివృద్ధి పనులను ఆయా శాఖల అధికారులు గుర్తించి నివేదికలు తయారు చేయాలన్నారు. జడ్పీటీసీ బద్దలరాజ్ కుమార్ మాట్లాడుతూ మండలం పరిధి లోని గ్రామాలలోని ఏ సమస్య వచ్చినా మా దృష్టికి తీసుకురండి అని, అద విధంగా సచివాలయ పరిధిలోని అర్హులైన ప్రతి పేదవానికి ప్రభుత్వ పథకాలు అందజేయాలన్నారు.విద్య,వైద్యం,అగ్రికల్చర్,ఆర్టికల్చర్, రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఆర్‌డబ్ల్యుఎస్ శాఖల సమస్యల పైన వారు మాట్లాడారు, గ్రామాలలోని

కాలువలు, సిమెంటు రోడ్లుగా నాడు నేడు కింద పాఠశాలలు ప్రహరీ గోడల నిర్మాణాలు చేపట్టామన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారులు, ఆర్టికల్చర్, అగ్రికల్చర్, విద్య, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

శనగ పంట పై పోలంబడి కార్యక్రమం

విశాలాంధ్ర - కోవెలకుంట్ల : మండలంలోని గొల్లదుర్తి గ్రామంలో సెనగ పంట పొలంబడి కార్యక్రమం నిర్వహించడం నిర్వ హించడం అయినది ఈ కార్యక్రమంలో భాగంగా సెనగ పంటలో విత్తన శుద్ధి ఎరువుల, యాజమాన్యం శనగ పంటలో పురుగులు తెగులు నివారణ గురించి వివరించారు . ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని శనగ పంటను పరిశీలించారు. శనగ పంటలు అక్కడక్కడ ఏండు తెగులు ఆశించడం గమనించడమైనది.శనగ పంటలో ముఖ్యంగా ఎండు తెగులు, మొదల కుళ్ళు తెగులు ,వేరుకుల్లు తెగులు ఆకుమాడు, తుప్పు తెగులు,బూజు తెగులు, ఆశించే అవకాశం ఉందన్నారు. శనగపచ్చ పురుగు, పచ్చ రబ్బరు పురుగు ఆశించే అవకాశం ఉన్నది. ఎక్కడైతే ఏండు తెగులు, మొదలుకుళ్ళు తెగులు ఆశించినదో, ఆ ప్రదేశంలో భావిష్టిన్ పౌడర్ గాని ,కాపరాక్సీ క్లోరైడ్ గాని నీటిలో కలిపి తెగులు సోకిన ప్రదేశంలో మొక్కల చుట్టూ పోయవలెను. అలాగే పురుగుమందుతోపాటు హెక్సా కొనజోలుగాని , ప్రొపి కొలజోల్ లాంటి శిలీంద్రపు మందులు తెగులు ఆసించకుండా కలిపి స్ప్రే చేయవలెను. అని ఈ కార్యక్రమంలో వివరించడమైనది. ఇందులో గ్రామ వ్యవసాయ సహాయకులు వ్యవసాయ విస్తరణ అధికారి డీ.నిరంజన్ రావు రైతు సోదరులు పాల్గొన్నారు. గ్రామంలో ఏదైనా సమస్య ఉన్న రైతు భరోసా కేంద్రం లో సలహాలు సూచనలు ఇవ్వడం జరుగుతుంది.

రామాలయానికి గోమాత దానం

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలోని యర్రగుంట్ల గ్రామానికి

చెందిన తాళ్లూరి బుగ్గన్న అను భక్తుడు రామాలయానికి ?20,000 విలువ గల గో మాతను శుక్రవారం దానం చేశారు.తాళ్లూరి బుగ్గన మరియు కుటుంబ సభ్యులు అందరూ రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి దూపదీప నైవేద్యాలు సమర్పించి వేద పండితుల మంత్రోచ్చరణ మధ్య గోవును దానం చేశారు.గోమాత యొక్క విశిష్టతను ప్రాధాన్యతను హిందూ సాంప్రదాయ పూజా కార్యక్రమాలలో గోమాత యొక్క అవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి నాగార్జున మరియు ఇతర కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గని కార్మికులకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలి

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని బెలుం గ్రామ గని కార్మికులకు

ప్రభుత్వ భూముల్లో ఇళ్ల పట్టాలు ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం గ్రామంలోని ప్రభుత్వ భూములను సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పి సుంకయ్య లతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎం రంగ నాయుడు మాట్లాడుతూ నాపరాతి గనులలో పనిచేస్తూ జీనం సాగిస్తున్న కార్మికులకు ఉండటానికి గృహ వసతులు లేకపోవడం శోచనీయమన్నారు.సొంత ఇల్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న గని కార్మికులను ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. అర్హులైన వారికి ఇళ్ల పట్టాలు ఇవ్వకుండా ఓట్ల రాజకీయాల కోసం వారికి నచ్చిన వారికే జగనన్న కాలనీలలో ఇళ్ల పట్టాలు ఇస్తున్నారని ఆరోపించారు. ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి ప్రభుత్వ భూములు అనువుగా ఉన్న కొంతమంది దళితులకు ఇండ్ల స్థలాలు ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా మండల రెవెన్యూ అధికారులుబెలుం గ్రామంలో ఉన్న దళితులకు ప్రభుత్వ భూముల్లో ఇళ్ల పట్టాలు ఇవ్వాలని లేనిపక్షంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.వీరి వెంట సిపిఐ సీనియర్ నాయకులు సంజీవులు, ఏఐటియుసి బనగానపల్లె నియోజకవర్గం కార్యదర్శిడి బాలకృష్ణ, మండల సిపిఐ నాయకులు రామకృష్ణ, సూర్యనారాయణ ఇల్లు లేని లబ్ధిదారులు శేఖర్, టీ దానమయ్య,చెన్నయ్య, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర - మిడ్తూర్ : ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని నందికొట్కూరు

ఎమ్మెల్యే ఆర్థర్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామం లో గడప గడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమం నిర్వహించారు.ఎమ్మెల్యే ఆర్థర్ ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాలును వివరిస్తూ, ప్రజా సమస్యలపై ఆరా తీస్తూ,ప్రజలను ఆప్యాయంగా ప్రజలను పలకరిస్తూ నిర్వహించిన కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుంది. ఎమ్మెల్యే ఆర్థర్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ సంక్షేమ పథకాలు నవరత్నాలు గ్రామీణ పట్టణ ప్రాంత ప్రజలందరికీ చేరువయ్యా అని తెలిపారు.వివిధ ప్రభుత్వశాఖలఅధికారులు వైఎస్సార్సీపీనాయకులుకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కుష్ఠు వ్యాధి గుర్తింపు సర్వే తనిఖీ

విశాలాంధ్ర - నంద్యాల : పట్టణంలోని వివిధ పట్టణ ఆరోగ్యకేంద్రాలయిన హరిజన

వాడ, యన్జిఓ కాలనీల పరిధిలో జరుగుతున్న కుష్ఠు వ్యాధి గుర్తింపు ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని పర్యవేక్షణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్వే చేస్తున్న ఆశాలకు, వాలెంటీర్లకు పలు సూచనలు చేస్తూ ఏ ఒక్క కుష్ఠు సోకిన వక్తిని వదలకుండా గుర్తించి చికిత్స అందేలా చూడాలని అలాగే ప్రతి ఇంటిని సందర్శించి ఇంటినందు వున్న అందరిని పరీక్ష చేయాలని ఆదేశించారు. అలాగే సర్వేలో ఏరకమైన చర్మ వ్యాధులు వున్నా వారిని అనుమానిత కేసులుగా గుర్తించి ఏ రోజుకు ఆరోజు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పంపించి డాక్టర్ చేత పరీక్షా చేయించి కుష్ఠు కేసా కాదా నిర్ధారించాలన్నారు. అధికారులు డాక్టర్ మల్లికార్జున రెడ్డి, డాక్టర్ సునీత, విజయకుమార్, పారామెడికల్ అధికారి గంగాధర్, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

27న మెగా ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - వెలుగోడు : వెలుగోడు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం అను గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ ఎండి డాక్టర్ జి రమేష్ సౌజన్యముతో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు జి రామలింగారెడ్డి, ప్రధాన కార్యదర్శి మక్బుల్ భాష ,కార్యనిర్వాహక సభ్యులు జయరామిరెడ్డి ,సుల్తాన్ మొహిద్దీన్ లు తెలిపారు. ఈ వైద్య శిబిరం ఆదివారం ఉదయం 10 గంటలకు ప్రారంభ మై మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉంటుందన్నారు . ఈ వైద్య శిబిరానికి గ్యాస్ట్రో ఎండాలజిస్ట్ ,గ్యాస్ ట్రబుల్ జీర్ణకోశ వ్యాధి నిపుణులు డాక్టర్ రమేష్, కార్డియాలజిస్ట్ డాక్టర్ ఫిలిప్స్, బీపీ మరియు షుగర్ వ్యాధి నిపుణులు డాక్టర్ శ్రీదేవి, ఆర్తోపిడిక్ కీళ్లు మరియు ఎముక ల విభాగ ము నుండి డాక్టర్ పాండురంగా రావు తోపాటు జనరల్ మెడిసిన్ వైద్య నిపుణులు పాల్గొంటారన్నారు. మండల ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకొవాలని కోరారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ : మహిళలపై జరుగుతున్న నేరాలను

నిరోధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన చట్టాలపై విద్యార్థినిలు అవగాహన కలిగి ఉం డాలని ఎస్సై సత్యనారాయణ తెలి పారు. శుక్రవారం స్థానిక మోడల్ స్కూల్లో ఆళ్లగడ్డ శక్తి టీం ఆధ్వర్యంలో విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. ఎస్సై మాట్లాడు తూ మహిళల భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం దిశయాప్, డయల్ 100, ఫోక్సో చట్టం తీసుకువచ్చిందన్నారు. లోన్ యాప్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏదైనా ఆపద సంభవిస్తుందని అనుకున్నప్పుడు దిశా యాప్ లేదా డయల్ 100కు ఫోన్ చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నూర్జహాన్, అధ్యాపక బృందం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

క్షయ వ్యాధిగ్రస్థులకు పౌష్టికాహారం పంపిణీ

విశాలాంధ్ర - వెలుగోడు : క్షయ వ్యాధిగ్రస్థులు డాక్టర్ సలహాలను

పాటిస్తూ, బలవర్ధమైన పౌష్టికాహారం తీసుకోవడం వల్ల తొందరగా నయమవుతుందని జిల్లా వైద్యాధికారిని ప్రభావతి అన్నారు. మండలంలోని మోతుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం క్షయ వ్యాధిగ్రస్థులను ఆరోగ్య సిబ్బంది దత్తత తీసుకోవడం జరిగింది. ప్రధానమంత్రి టిబి.ముక్తి భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా టిబి.పేషంట్లకు పౌష్టికాహార మైన సరుకులను అందజేయడం జరిగింది. టి.బి.పేషంట్లను దత్తత తీసుకున్న వారు డాక్టర్లు ప్రసన్నలక్ష్మి, కృష్ణమూర్తి, సూపర్‌వైజర్లు నాగేశ్వరరావు, శ్రీరాములు, ఆరోగ్య సిబ్బంది మధుసూదన్, శ్రీదేవి, హేమలత, బాలచంద్రుడు, హృషీకేష్, శేఖర్ బాబు, కల్పలతలు, వీరు క్షయ వ్యాధి గ్రస్థులకు నెలకోసారి 6నెలల పాటు పౌష్టికా హారం అందజేయడం జరుగుతుంది.టిబి.సూపర్‌వైజర్ రాజు క్షయ వ్యాధి గురించి రోగులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో టి.బి.మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సునీత, వైసీపీ నాయకులు సుధాకర రెడ్డి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

28న జిల్లా జూడో జట్టు ఎంపిక పోటీలు

విశాలాంధ్ర - మిదుతూరు : ఈ నెల 28న జిల్లా జూడో జట్టు ఎంపిక పోటీలను శ్రీ నవనంది హై స్కూల్ లలో నిర్వహిస్తున్నట్లు జిల్లా జూడో సంఘం సీఈవో బి.శ్రీధర్ మరియు అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి కార్యదర్శి బి .శ్రీకాంత్ ఓ ప్రకటనలో తెలిపారు. ఎంపికకు హాజరయ్యే బాల బాలికలకు ఆధార్ కార్డు జనన ధ్రువీకరణ పత్రం మరియు పాస్ ఫోటోలు నాలుగు తప్పనిసరిగా ఉండాలని,జూనియర్ వయోపరిమితి 2007,2005,2003, 2002 జన్మించిన వారే ఉండాలని తెలిపారు. అంతేగాక వివిధ విభాగాలలో జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు డిసెంబర్ 3నుండి ఐదో తేదీ వరకు కాకినాడలో జరిగే జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్లో ఛాంపియన్షిప్లో పాల్గొంటారని జిల్లా జూడో సంఘం సీఈవో అధ్యక్ష మరియు కార్యదర్శి తెలిపారు.

వరిలో పంట కోత ప్రయోగం

విశాలాంధ్ర- ఉయ్యాలవాడ : మండలంలోని మాయలూరు గ్రామ సమీపం

లో సాయిరెడ్డి, రామసుబ్బయ్య, సుబ్బరాయుడులకు చెందిన వరి పొలంలో శుక్రవారం ఎంపీఈవో ప్రసాద్ పంటకోత ప్రయోగం నిర్వహించారు. విత్తన తృప్తి కారణంగా 25 మీటర్ల విస్తీర్ణంలో ప్రయోగం చేశారు.ఎకరాకు 32 నుంచి 35పైగా బస్తాల దిగుబడి రావచ్చని అంచనా వేశారు. గ్రామ సర్పంచ్ జనపాల సాయిరెడ్డి, వ్యవసాయ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

ఫార్మసీలో ఫార్మా ఎక్స్ పో 2022 ఏర్పాటు

విశాలాంధ్ర - నంద్యాల : 61వ జాతీయ ఫార్మసీ వారోత్సవాల్లో భాగంగా

శాంతిరాం ఫార్మసీ కళాశాల యందు విద్యార్థులు ఫార్మా ఎక్స్ పో 2022 ఏర్పాటు చేశారు. ఈ ఎగ్జిబిషన్‌లో ఫార్మా ఉత్పత్తులతో ఏర్పాటు చేసిన బిజినెస్ స్టాల్స్‌లో మందుల తయారీ పరికరాలు, వ్యాక్సిన్ రూపకల్పనలో ఉపయోగపడే టెక్నాలజీ, మందుల తయారీలో అధునాతన టెక్నాలజీ తదితర అంశాలపై విద్యార్థులు ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఇంకా సైంటిఫిక్ స్టాల్స్‌లో మానవాళికి ముప్పు కల్గించే కోవిడ్ లాంటి వ్యాధులు, క్యాన్సర్, గుండె లివర్, కిడ్నీ సమస్యలు, సమతుల్య ఆహారం వల్ల కలిగే మేలు, జింక్ ఫుడ్స్, నిల్వ చేసిన ఆహారం తినడం వల్ల ఆరోగ్యంపై కలిగే దుష్పరిమాణాలు గురించి తెలియచేస్తూ ఏర్పాటు చేసిన ప్రదర్శనలు ఆలోచింపచేసే విధంగా ఉన్నాయి.ఆర్జీఎం, శాంతిరాం విద్యాసంస్థల నుండి వచ్చిన విద్యార్థులు ఈ ఎగ్జిబిషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ మధుసూదన్ శెట్టి మాట్లాడుతూ విద్యార్థులకు ఈ అద్భుతమైన అవకాశాన్ని కల్పించిన మేనేజ్మెంట్ కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమానికి ఆర్గనైజర్ లుగా అధ్యాపకులు పవన్ కుమార్, మహేశ్వర్ రెడ్డి, జ్యోతి, కిరణ్మయి, రేణుకా దేవి వ్యవహరించారు.

విధుల సక్రమంగా నిర్వహించకుంటే చర్యలు

విశాలాంధ్ర - చాగలమర్రి : సచివాలయ సిబ్బంది విధులు సక్రమంగా నిర్వహించకుంటే చర్యలు తప్పవని ఇన్‌చార్జి ఎంపీడీఓ చంద్రశేఖర్ హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని చింతలచెరువు గ్రామంలోని చింతల చెరువు సచివాలయాన్ని అకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని లేకుంటే చర్యలు తప్పవన్నారు. అనంతరం ఉపాధి నిధులతో నిర్మిస్తున్న వెల్‌నెస్ సెంటర్ ను పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు,ఏపిఓ నిర్మల,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సుస్థిర అభివృద్ధి లక్ష్యం పై అవగాహన

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ నందు ట్రైనింగ్ ఇన్ మిషన్ రీచ్ ఫర్ (సుస్థిర అభివృద్ధి లక్ష్యము) ఎస్ డిజి గోల్స్ ప్రోగ్రాంను వి.లీలావతి ప్రాజెక్టు డైరెక్టర్ నంద్యాల జిల్లా ఉమన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్‌ఆధ్వర్యంలో హెల్త్ వెల్నెస్ సెంటర్లోని సిహెచ్ఓ లకు గ్రామ సచివాలయ హెల్త్ హెల్త్ సెక్రటరీలకు విలేజ్ మహిళ పోలీసులకు అంగన్వాడి టీచర్లకు, ఆశలకు, రెడ్యూస్ మాస్ న్యూట్రిషన్, ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్, అనీమియా మేనేజ్మెంట్, చైల్డ్ మ్యారేజ్, హైజిన్ లపై ట్రైనింగ్ ప్రోగ్రామ్ ను ఏర్పాటు చేశారు.ఈ ప్రోగ్రాం నందు కల్లూరి పెద్ద మస్తానయ్య సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ టీవీ యూనిట్ టీబీ పై అవగాహన కల్పించారు.సిడిపిఓ నందికొట్కూరు కోటేశ్వరి, సిడిపిఓ ఆర్లగడ్డ తేజస్వి రి, విజయ్ కుమార్, ఎస్బీసీసీ నంద్యాల జిల్లా కోఆర్డినేటర్ రమణ, హెల్త్ ఎడ్యుకేటర్ పీహెచ్సీ గోస్పాడు మల్లికార్జున, హెల్త్ ఎడ్యుకేటర్ పీహెచ్సీ పాముల పాడు గ్రేడ్ వన్ అంగన్వాడి సూపర్వైజర్ పద్మావతి ట్రైనింగ్ ఇచ్చారు. ఐసిడిసి సూపర్వైజర్స్ విజయ కుమారి, దేవ జయమ్మ, సూర్యకుమారి, కుమారి, రవికుమార్, హెల్త్ వెల్నెస్ సెంటర్ సిహెచ్ వోలు, సచివాలయ ఆరోగ్య సెక్రటరీలు, అంగన్వాడీ టీచర్లు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి యోగా పోటీలకు విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : రాష్ట్రస్థాయి యోగా పోటీలకు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివే విద్యార్థి గురునాథ్ రెడ్డి ఎంపికయ్యాడు. ఈనెల 24వ తేదీన కర్నూల్ డిఎస్ఏ క్రీడా ప్రాంగణంలో జరిగిన రాష్ట్ర ఎస్‌జీఎఫ్ స్కూల్ గేమ్స్ కర్నూల్ మరియు నంద్యాల ఉమ్మడి జిల్లాల యోగ ఎంపిక పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలవిద్యార్థి గురునాథ్ రెడ్డి మంచి ప్రతిభ కనబరచి సిల్వర్ మెడల్ గెలిచి రాష్ట్రస్థాయి యోగ పోటీలకు ఎంపిక కావడం జరిగింది. విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆదిలక్ష్మమ్మ మరియు, ఉపాధ్యాయుల బృందం విద్యార్థినితో పాటు వ్యాయామ ఉపాధ్యాయుడు బి.బాబును అభినందించారు. సైన్సు ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్యం, దస్తగిరి రెడ్డి, రాణి రంగమ్మ పాల్గొన్నారు.

అవయవాలు దానం చేసి ఆయువును నిలపండి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : అవయవదానంపై ప్రజల్లో విస్తృత మైన అవగాహన రావాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవన్ దాన్ సమన్వ యకర్త మరియు విమ్స్ డైరెక్టర్ డా. రాంబాబు అన్నారు. ఈనెల 27న జాతీయ అవయవదానం దినోత్సవాన్ని పురస్కరించు కొని శనివారం కర్నూలులోని కిమ్స్ హాస్పిటల్లో ఆయన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లక్షల మంది అవయవాలు అందుబాటులో లేక మరణిస్తున్నారని అన్నారు. రోడ్డు ప్రమదాలు జరిగినప్పుడు వారిని స్థానికి ఆస్పత్రులకు తరలిస్తుంటారని, ఆపై మెరుగైన వైద్యం కోసం దూర ప్రాంతాల్లోని ఆస్పత్రులకు తరలిస్తుంటారని తెలిపారు. ఆ ప్రయాణ సమయంలో బ్రెయిన్ డెత్‌గా మారి ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ సమయంలో వారి కుటుంబాలకు, బంధువు లకు అవయవ దానంపై అవగాహన కల్పించి అవయవాలు దానం చేసేలేలా కృషి చేయాలన్నారు. ఒక మనిషి మరణించి నప్పుడు అతడు అవయవాలు దానం చేస్తే...మరో ఎనిమిది మంది ప్రాణాలు కాపాడగలరు. అవయవాలదానం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా జీవన్ దాన్ అనేక సంస్థను ఏర్పాటు చేసిందన్నారు రోగులు అవయవాల కోసం ధరఖాస్తూ చేసుకోవచ్చని అవయవాల దానం కోసం కూడా స్వచ్ఛధంగా తమ పేర్లను నమోదు చేసుకునే అవకాశం ఉందన్నారు.గద్వాల ప్రాంతానికి చెందిన ఓ మహిళా చనిపోయిన తర్వాత తన అవయవాలు దానం చేసి ఇతరుల ప్రాణాలు కాపాడటం జరిగిందన్నారు. ఇలా ప్రతి ఒక్కరూ స్వచ్ఛధంగా ముందుకు వచ్చి అవయవాలు దానం చేసినప్పుడే...రోగులను కాపాడగలిగి వారికి మంచి భవిష్యత్తును ఇవ్వగలుగుతామన్నారు.శనివారం జరిగేకార్యక్రమంలో తెలంగాణ, ఏపీ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వైద్యులు అవయవదానంపై, అపోహలు,వాస్తవాలు, అవయవాలదానంపై పేర్లు ఎలా నమోదు చేసుకోవాలి, ఎలాంటి సందర్భాల్లో అవయవాలు స్వీకరిస్తారని, మార్పిడి ఎప్పుడు చేస్తారు అనేఅంశాలపై శిక్షణ కార్యక్రమానికి రాయలసీమలోని వివిధఆస్పత్రులనుండివచ్చే వైద్యులకు అవయవదానంపై అవగాహన, శిక్షణ ఇవ్వనున్నారు.

అసాంఘిక కార్యక్రమాలకు నిలయం ఇండోర్ స్టేడియం

విశాలాంధ్ర - పత్తి కొండ : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం లో ఉన్న ఇండోర్ స్టేడియం అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారింది. అసాంఘిక కార్యక్ర మాలు ఏ విధమైన అడ్డంకి లేకుండా ఏకంగా రూమ్ తలు పులను పగలగొట్టి, తమకు ఎలాంటి ఆటంకం కలగకుండా రాత్రి వేళల్లో కొంతమంది యువకులు

బర్త్ డే పార్టీల పేరుతో మద్యం సేవించి క్రీడా మైదానం లోనే మద్యం సీసాలు, బిర్యానీ పొట్లాలు విచ్చలవిడిగా పారేసి పోతు న్నారు. మరి కొంతమంది చీకటి పడగానే క్రీడా మైదానాన్ని మద్యం తాగేందుకు ఉపయోగించుకుంటున్నారు. ఇండోర్ స్టేడి యంలో షటిల్ ఆడేందుకు ప్రవేశ రుసుము 2000 రూపాయలు చెల్లించి, నెలకు 400రూపాయలు చెల్లిస్తుండగా,జిమ్ చేసేందుకు ప్రవేశ రుసుము 500రూపాయ లు, నెలకు200రూపాయలు చొప్పున చెల్లిస్తు న్నారు. ఇదే కాకుండా జిల్లా కేంద్రం నుండి ఇండోర్ స్టేడియం నిర్వహణకు నిధు లు కేటాయిస్తున్నారు. స్టేడియం నిర్వహణకు ఒక ఇన్చార్జి, ఒక వాచ్‌మెన్‌ను కేటా యించడం జరిగింది. రాత్రి వేళల్లో అసాంఘిక కార్యక్రమాలు యథేచ్ఛగా కొన సాగిస్తున్నారు.రాత్రి వేళల్లో గస్తీ నిర్వహించే పోలీసులు అటువైపు చుట్టపు చూపు గా వెళ్లిపోవడం వల్లే ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికైనా అసాంఘిక కార్యక్రమాలను అరికట్టాలని పలువురు కోరుతున్నారు.

ప్రత్యేక హెూదా ఏపీ ప్రజల హక్కు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ఏపీకి ప్రత్యేక హెూదా ఇవ్వక పోతే కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి - రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసీపీకి పుట్టగతులు ఉండవని వామపక్ష నేతలు హెచ్చరిం చారు. శుక్రవారం డిల్లీలో ప్రత్యేక హెూదా, విభజన హామీల అమలు కోసం డిల్లీ జంతర్‌మంతర్ వద్ద ఆందోళన చేస్తు న్న విద్యార్థి - యువజన సంఘాలకు సంఘీభావం తెలుపుతు కలెక్టరేట్ వద్ద సీపీఐ నగర కార్యదర్శి పీ. రామకృష్ణారెడ్డి, సీపీఎం ఓల్డ్‌సిటీ కార్యదర్శి రాజశేఖర్ అధ్యక్షత నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భ ంగా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు ఎస్ఎన్ రసూల్, ఎస్ మునెప్ప, సీపీఎం జిల్లా నాయకులు రాధాకృష్ణ, రామాంజనేయులు తదితరులు మాట్లాడుతూ విభజన సమయంలో ఏపీకి ప్రత్యేక హెూదా, వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్రలకు ప్రత్యేక ప్యాకేజి ఇస్తామని హామీ ఇచ్చిన నేడు బీజేపీప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8సంవత్సరాలు అయినా నేటికి నోరు మెదపక పోవడం దారుణమన్నారు. రాష్ట్రం లో వైసీపీ తమకు 25 ఎంపీలను గెలిపిస్తే కేంద్రంలో బీజేపీ మెడలు వంచి ప్రత్యేక హెూదా సాధి స్తామని చెప్పి నేడు మోడీ అడుగులకు మడుగులు వత్తుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, ప్రతిపక్షంలో ఉన్న టీడీపీలు ప్రత్యేక హెూదా కోసం కేంద్ర ప్రభుత్వం వత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. అధి కారపార్టీ ఎంపీలు పార్లమెంట్‌లో ఆందోళన చేసి ఏపీ ప్రత్యేక సాధన కోసం కేంద్రంపై వత్తిడి తీసుకురావాలని లేనిపక్షంలో రాబోయో ఎన్నికలలో ప్రజలు తగిన గుణపాఠం చెపుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర సహాయ కార్యర్శు జీ చంద్రశేఖర్,మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు రంగన్న, ఏఐవైఎఫ్ నాయకులు శ్రీనివాసులు, నగర కార్యవర్గ సభ్యులు కుమార్,వెంకటేష్, ఈశ్వర్, రామాంజనేయులు,కృష్ణ,సీపీఎం,ప్రజా సంఘాలనాయకులునరసింహులు, నాగేష్, మహ్మద్ హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

నీటి సరఫరా పై ప్రత్యేక చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర- కౌతాళం : మేజర్ పంచాయతీ అయినా కౌతాళంలో మంచినీటి సరఫరాపై ప్రత్యేక చర్యలు తీసుకో వాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ డిపిఓ కు ఫిర్యాదు చేసి నట్లు తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామంలో మంచినీటి సరఫరా పై డిపిఓ దృష్టికి తీసుకెళ్లినట్లు వివరించారు. నేటి సరఫరా పది రోజులకు ఒకసారి సరఫరా చేయడం గ్రామ ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. నీటిని శుద్ధి చేయకుండా చేస్తుండడంతో ప్రజలు పలు రోగాల బారిన పడుతున్నారని అన్నారు. ఈ విషయంపై పంచాయతీ అధి కారులకు, సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లిన ప్రజలం లేకపోయిందన్నారు. డిపిఓ దృష్టికి తీసుకెళ్లినట్లు సమస్యపై తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

ఆకలి బాధలు తీర్చినందుకు హర్షం

విశాలాంధ్ర - దేవనకొండ : తొమ్మిది నెలల నుండి వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్న ఓట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వం వేతనాలు మంజూరు చేసి వారి ఆకలి బాధలు తీర్చినందుకు లోక్‌సత్తా ఆలూరు నియోజకర్గ ఇంచార్జీ రాందాస్‌గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని మూడు వేలమంది పైగా వైద్య విధాన్ పరిషత్ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు అందక విలవిలాడుతుంటే లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి చొరవ తీసుకొని రాష్ట్ర ఆప్కాస్ ఎండి వాసుదేవరావు, డైరెక్టర్ మెడికల్ అండ్ హెల్త్ (డిఎంఈ) కమిషనర్ వైద్య ఆరోగ్యశాఖతో పాటు ఇతర ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్ళడంతో వేతనాల సమస్యను పరిష్కరించిన్నట్లు ,రాష్ట్ర వ్యాప్తంగా ఔట్సోర్సింగ్ ఉద్యో గుల బ్యాంక్ ఖాతాల్లో జమ అయ్యేటట్టు చేయడం అభినందనియమన్నారు.

మహిళలకు సమాన హక్కులు కల్పించాలి

విశాలాంధ్ర - కృష్ణగిరి : మహిళలకు అన్ని రంగాల్లో సమాన హక్కులు కల్పించాలని ఎంపీడీవో మోహన్‌కుమార్ అన్నారు. శు క్రవారం మండల కేంద్రమైన క్రిష్ణగిరిలో ర్యాలీ నిర్వహించి వెలుగు కార్యాలయంలో

ఏపిఎం దాసన్న అధ్యక్షతన లింగ వివక్షత అనే వర్క్ షాప్ నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ మహిళలకు అన్ని రంగాల్లో సమాన హక్కులు కల్పించడమే కాకుండా వారిని వివక్షతకు గురి చేయకూడదు అన్నారు. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించకుండా తల్లి, చెల్లి, అక్క, కూతురు స్వభావంతో చూడాలని ఆయన అన్నారు. మహిళల రక్షణ నిమిత్తమై ప్రభుత్వం ప్రవేశపెట్టిన దిశ యాప్ ను ప్రతి ఒక్కరు డౌన్లోడ్ చేసుకోవాల న్నారు. పొదుపు గ్రూపుల ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదిగి సొంతంగా జీవనోపాధికి పాటుపడుతున్నారు అన్నారు. నేటి సమాజంలో పురుషులతో సమానంగా మహిళలు పోటీ ప్రపంచంలోకి వచ్చారని ఆయన తెలిపారు. ప్రభుత్వం మహిళలకు ప్రత్యేక చట్టాలు, రిజర్వేషన్లు కల్పించి పలు రకాలు గా అవకాశాలు కల్పిస్తూ ముందుకుతీసుకొస్తుందన్నారు.ఐసిడిఎస్ అడిషనల్ పిడి, ఐసిడిఎస్ సూపర్వైజర్ ఉపాధి ఏపీవో, మండల మహిళా అధ్యక్షురాలు వెలుగు సీసీలు పొదుపు గ్రూపు సభ్యులు, బుక్ కీపర్లు పాల్గొన్నారు.

ఇంటి వద్దకే పాలన

విశాలాంధ్ర - కర్నూలు లీగల్ : రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న జనరంజక పాలన,అవినీతి రహిత పాలన అందిత స్తున్నారని జగనన్న ప్రభుత్వాన్ని దీవించాలని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు.శుక్రవారం పాణ్యం నియోజకవర్గ పరిధిలోని, కల్లూరు అర్బన్:37వ వార్డులోని 97వ సచివాలయం:వీకర్ సెక్షన్ కాలనీలో పర్యటిసూ. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి అందేలా చూడాలని సంబంధిత సచివాలయ సిబ్బందిని ఆదేశం చారు. డిప్యూటీ మేయర్ సిద్దారెడ్డి రేణుక,స్థానిక వార్డ్ కార్పొరేటర్ అయేషా సిద్దిఖా,షరీఫ్,కార్పొరేటర్ సాపురు మాధురి,వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ జన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అక్కిమి హనుమంతు రెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్సిసెల్ శివ సందేపోగు,వైఎస్సార్ సీపీ నాయకులు...రంగారెడ్డి,శంకర్ రెడ్డి, గోపినాథ్, ముల్ల హుస్సేన్ సాహెబ్,వర్ల సుంకన్న,సాయి,పెద్దన్న,ఇంకా 37వ వార్డు లోని వైఎస్సార్ సీపీ నాయకులు. ..కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్లు విడుదల

విశాలాంధ్ర - వెల్దుర్తి : ఏపీ భవన నిర్మాణ కార్మికుల సంఘం 7వ జాతీయ మహాసభలు రాజమండ్రిలో నవంబర్ 26 27 28 తేదీలో జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం వాల్ పోస్టల్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ భవన కార్మిక సంఘం కర్నూలు జిల్లా అధ్యక్షుడు జి నాగమద్దయ్య ఏఐటీయూసీ మండలాధ్యక్షుడు బి మాధవ స్వామి ,యేసయ్య భవన నిర్మాణ కార్మికుల మండల కార్యదర్శి చిన్నమాదులు,మండలాధ్యక్షుడు బి రామాంజనేయులు, సహాయ కార్యదర్శి డి భాస్కర్, మౌలాలి రాజు, మొదలగువారు పాల్గొన్నారు.

దళిత మహిళపై అత్యాచారం,ప్రశ్నిస్తే బూతు పురాణం

విశాలాంధ్ర - కోడుమూరు : నాగరికత అభివృద్ధి చెందుతున్న కాలంలో కూడా దళితులు అణచివేతకు గురవుతూనే ఉన్నారని,దళిత మహిళలపై అత్యాచారాలు జరుగుతూ ఉన్నాయని వీటిని ప్రశ్నిస్తే బూతు పురాణాలతో, కులం పేరుతో దూషిస్తున్నారని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నాగేష్ అన్నారు.శుక్రవారం పట్టణంలోని స్థానిక అంపయ్య సర్కిల్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద రాష్ట్ర అధ్యక్షుడు సురేష్ మాదిగపై దాడి చేసిన నగరిపాలెం సిఐపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదుచేసి వెంటనే సస్పెండ్ చేసి, రౌడీషీట్ ఓపెన్ చేయాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు నిరసన కార్యక్రమం చేపట్టారు.ఎమ్మార్పీఎస్ కార్యకర్తలతో కలిసి అంబేద్కర్ సర్కిల్ వద్ద భారీసంఖ్యలో పాల్గొని సాంబయ్య చౌదరిని ఉరితీయాలి అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు.నిరసన చేపట్టిన రాష్ట్ర అధ్యక్షుడు సురేష్ మాదిగపై దాడి చేసిన నగరిపాలెం సిఐపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదుచేసి వెంటనే సస్పెండ్ చేసి,రౌడీషీట్ ఓపెన్ చేయాలని అలాగే అత్యా చారాలకు పాల్పడిన సాంబయ్య చౌదరిని ఉరితీయాలని జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు కె రాజు,మండల అధ్యక్షుడు నాగేష్ మాదిగలు కోరారు.ఈ కార్యక్రమంలో ఏసురత్నం,దేవిడ్,ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

ఫ్లోరైడ్ నీటి సమస్యను పరిష్కరం చూపుతా!

విశాలాంధ్ర - ఆస్పరి : డి.కోటకొండ గ్రామాన్ని పట్టి పీడిస్తున్న ఫ్లోరైడ్ నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతానని కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని డి.కోటకొండ గ్రామం లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సర్పంచ్ జయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వ హించారు.ముందుగా స్థానిక వైయస్సార్సీపి నాయకులు మంత్రికి స్వాగతం పలి కారు. సచివాలయ కేంద్రంలో గ్రామ అభివృద్ధి ప్రణాళికలపై సమీక్ష సమావే శాన్ని నిర్వహించారు. మంత్రి జయరాం ఇంటి ఇంటికి నేరుగా వెళ్ళి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ వారితో మమేకమై ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, వారి ఇంటికి చేకూరుస్తున్న లబ్ధి గురించి తెలుసుకున్నారు. అర్హత ఉండి పథకాలుఅందని వారు ఉంటే, వారి వివరాలు సేకరించి పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించినారు. గ్రామస్తులు మాట్లాడుతూ కారుమంచి గ్రామం నుండి మా గ్రామానికి వచ్చే రోడ్డు అధ్వానంగా తయారయిందని మరమ్మత్తులు చేయించాలని,త్రాగునీటి సమస్యను పరిష్కరించా లని, గ్రామంలో సిసి రోడ్లు డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని మంత్రి దృష్టికి తీసుకురాగా డి.కోట కొండ గ్రామానికి 10 లక్షలు బైలు పత్తి కొండకు 5లక్షలు, గార్లపెంటకు5 లక్షలు మొత్తం 20లక్షలు నిధులను మంజూరు

చేశారు.మంత్రిసోదరుడు గుమ్మనూరు నారాయణస్వామి, వ్యవసాయ సలహా కమి టీ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, ఎంపీడీవో మల్లేశ్వరి, ఆస్పరి ఆలూరు వైకాపా మండల కన్వీనర్లు పెద్దయ్య,వీరేష్,మాజీ కన్వీనర్ రామాంజనేయులు, జిల్లా కేడీసీసీ డైరెక్టర్ మూలింటి రాఘవేంద్ర,సొసైటీ చైర్మన్‌కట్టెల గోవర్ధన్, సీఈవో అశోక్, కో-కన్వీనర్ పురుషోత్తం రెడ్డి,ఎంపీటీసీరాధాకృష్ణ,వైకాపానాయకులురంగన్న, హుసేని,తిమ్మప్ప, బసవరాజు, నాయుడు, నరసింహ, రమణ, పంచాయితీ కార్యద ర్శులులక్ష్మన్న, సురేష్,వీఆర్వోరామాంజనేయులు,సచివాలయసిబ్బంది, వాలంటరీలు పాల్గొన్నారు.

జగన్ వల్లే విద్యాభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర - హొళగుంద : మండల పరిధిలోని వందవాగాలి తెలుగు ప్రాథమికోన్నత పాఠశాలకు నాడు నేడు రెండో విడత గా అదనపు గదుల నిర్మాణం కాంపౌండ్ గోడ పాఠశాలలో మరమ్మతు పనుల కోసం 56 లక్షల రూపాయలు మంజూరయ్యాయని హెడ్మాస్టర్ హుస్సేన్ బి అన్నారు. పాఠశాల అభివృద్ధి పనుల కోసం శుక్రవారం భూమి పూజను హెడ్మాస్టర్ హుస్సేన్ బి వైకాపా నాయకుడు మెలిగిరి పాఠశాల చైర్మన్ చంద్రన్న సర్పంచు భర్త శేషప్ప కన్నడ హై స్కూల్ హెడ్మాస్టర్ ముత్తన్న చేశారు. ఈ సందర్భంగా వైకాపా నాయకుడు మెలిగిరి మాట్లా డుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా నాడు నేడు పథకాన్ని ప్రవేశపెట్టి ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి బాటలో నడిపించా దని కొని ఆదారు గ్రామానికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం మాల మల్లేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు వైకాపా ఇన్చార్జి గుమ్మ నూరు నారాయణస్వామి ఆధ్వర్యంలోనాడు నేడు పథకానికి 56లక్షల రూపా యలు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప చైర్మన్ నబిబి, ఉపాధ్యాయులు శరణప్ప, తేజప్ప, నాగలక్ష్మి , మల్లేశ్వరి, ఎంపీఈఓ ఉత్తరన్న, గ్రామ పెద్దలు కర్లింగా హుస్సేన్ పీరా, విద్యార్థులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నాడు నేడు పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : మండలంలోని మండగిరి మేజర్ గ్రామపంచాయతీ తిరుమలనగర్‌లో ఎంపీ యూపీ పాఠశాలలో జరుగు తున్న నాడు నేడు పనులను ఎంపీడీవో గీతా వాణి శుక్రవారం పరిశీలించారు. పరిశీ లనలో భాగంగా పాఠశాల ఆవర ణంలో జియాలజిస్ట్ ధనుంజయ రెడ్డి సమక్షంలో

ఎంపీడీవో గీతావాణి నూతన బోరు వేసేందుకు పాయింట్‌ను చూశారు. పాఠ శాలను ఆవరణాన్ని క్షుణ్ణంగా పరిశీలించి ఉపాధ్యాయులకు సిబ్బందికే తగు సూచనలు ఇచ్చారు. పేద పిల్లల భవిష్యత్తు చదువుపై ఆధా రపడి ఉందనీ, ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేయడం జరుగుతుం దని నాణ్యమైన విద్యతో పాటు నాణ్యమైన మధ్యాహ్న భోజన పథకాన్ని వడ్డించాలని సూచిం చారు.నాణ్యత ప్రమాణాలు లోపిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మండగిరి మాజీ సర్పంచ్ శేశిరెడ్డి,సెక్రెటరీ చంద్రశేఖర్, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ వెంకటేశ్వరమ్మ, మహిళా కానిస్టేబుల్ పలువురు పాల్గొన్నారు.

లింగ వివక్షకు ముగింపు పలుకుదాం..

విశాలాంధ్ర - సి. బెళగల్ : ఆడపిల్లలపై లింగ వివక్షత చూపకుండా అందరితో సమానంగా చూసి లింగ వివక్షతకు ముగింపు పలకాలని మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం మండల కేంద్రం లోని మండల అభివృద్ధి కార్యాలయం నుండి సి.బెళగల్ బస్టాండు వరకు మండల మహిళా సమాఖ్య మహిళలు లింగ వివక్షత పై భారీగా ర్యాలీ నిర్వహించారు. అభివృద్ధి కార్యాలయంలో సమావేశం నిర్వహించి ఆ సమావేశంలో ఎంపీడీవో ఏసి రాముడు మాట్లాడుతూ కేంద్ర గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ వారు లింగ అసమానత్వ సమస్యలు ఎదుర్కోవడం కొరకు నిర్మాణాత్మకమైన వ్యూహాలను అమ లు చేయడం కొరకు స్వయం సహాయక సంఘాలు ఇతర ప్రభుత్వ విభాగాలు వివిధ పౌర సమాజ సంస్థల అనుసంధానంతో నవంబర్ 25వ తేదీ నుండి డిసెం బర్ 23 వరకు లింగ వివక్షతకు వ్యతిరేకంగా జాతీయ ప్రచారం నిర్వహించాలని సూచించడంతో ర్యాలీ నిర్వహించడం జరిగిందని అలాగే భయము, వివక్ష మరియు హింస ఎటువంటి లింగ వివక్షత లేకుండా మహిళలు సమాజంలో గౌరవప్రదమైన జీవితం గడపాలని ఆయన అన్నారు. మహిళలు మా ఆడపిల్లల అందరికీ 18 సంవత్సరములు నిండిన తర్వాత పెళ్లి చేస్తాం, అలాగే మా ఆడపిల్ల లందరిని చదివిస్తాం, మహిళల మీద జరిగే ఎటువంటి హింసనైనా ఎదిరించి పోరాడుతామని

ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఏసీ రాముడు, ఎంపీపీ బొంతల మునెప్ప, సి బెళగల్ సర్పంచ్ పాండు రంగన్న, గుండ్రేవుల గ్రామ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి ఈవో ఆర్ డి సందీప్, ఏపిఎం వెంకటస్వామి, అకౌంటెంట్ గోవిందు, ఆయా గ్రామాల పొదుపు లక్ష్మి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

పిసిసి అధ్యక్ష ఎన్నిక పట్ల హర్షం

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ పిసిసి అధ్యక్షులుగా గిడుగు రుద్రరాజును ఏకగ్రీవంగా నియ మిస్తూ ఏఐసిసి ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్ ఉత్తర్వులు

జారీ చేయడం జరిగిందని, ఎన్నికైన కమిటీని ఆదోని నియోజకవర్గం కమిటీ హర్షం వ్యక్తం చేస్తున్న ట్లు శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమక్షంలో తెలిపారు. ఈ కమిటీలో రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షుడిగా మస్తాన్వలి జంగా గౌతం పద్మశ్రీ సుంకర యువనేత రాకేష్ రెడ్డి లను నియమించడం సంతోషించదగ్గ విషయం అన్నారు. నియోజకవర్గ అధ్యక్షులు నీలకంఠపు మాట్లాడుతూ రాష్ట్రానికి కొత్త న్యాయకత్వాన్ని వహిస్తున్న గిడుగు రాజా గారు సమ్యు డు, వివాహరహితుడనీ, గతంలో కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు అందిస్తూ ఎమ్మెల్సీగా పనిచేసే నేడు రాష్ట్ర రథసారధిగా నియమించ దన్ని ఆనందదాయకమన్నారు. యువతను ప్రోత్సహించే విధంగా గిడు గు రుద్రరాజును పీసీసీ అధ్యక్షులుగా ఎన్నుకున్న పట్ల జాతీయ కాంగ్రె స్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున కార్గే, జాతీయ ఉపాధ్యక్షులు రాహుల్ గాంధీ, మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతామన్నారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి మారుతిరావు సీనియర్ నాయకులు సాయినాథ్, దేవిశెట్టి వీరేష్ ఉన్నారు.

అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర - పెద్దకడబూరు : అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి స్పష్టం చేశా రు. శుక్రవారం మండల పరిధిలోని రాగిమాన్ దొడ్డి

గ్రామంలో గ్రామ సర్పంచ్ చంద్రకళ, వైసీపీ నేత యంకప్పస్వామి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోపాటు వైసీపీ నేతలు ప్రదీప్ రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎంపిపి రఘురామ్, గజేంద్రరెడ్డి, విజేయేంద్రరెడ్డి, సర్పంచ్ చంద్రశేఖర్ ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు అమలు, వాటి లబ్ధి గురించి వివరిస్తూ, కరపత్రాలను అందజేశారు.అర్హత ఉండి పథకాలు అందకపోతే తన దృష్టికి తీసుకొని రావాలని, తప్పకుండా న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. పేదలకు సంక్షేమ పథకాలు అందజేసే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మరువవద్దని కోరారు.ఎంపీడీఓ వెంకట రమణప్ప, ఆర్ఐ మహేష్, ఏఈలు వేణుగోపాల్, మల్లయ్య, సాయికుమార్, నాగేంద్రం, ఏపీఎం మహేష్, ఏపీఓ రామన్న, నాయ కులు రమేష్, శేషప్ప, రామకృష్ణ,నాగేంద్ర, మునిస్వామి పాల్గొన్నారు.

మార్చి చివరి వరకు సాగునీటిని విడుదల చేయాలి

విశాలాంధ్ర - దేవనకొండ రూరల్ : ఒకవైపు స్థానిక మంత్రి మార్చి నెల చివరి వరకు నీళు ఇస్తామని ప్రకటన చేసినప్పటికీ హంద్రీ నీవా అధికారులు మాత్రం డిసెంబర్ నెల వరకే నీటి విడుదల అంటూ సర్క్యూలర్ జారీ చేయడం ఏంటని జనసేన పార్టీ ఆలూరు నియోజకవర్గ ఇంచార్జి వెంకప్ప ప్రశ్నించారు.శుక్రవారం తహశీల్దార్ కార్యా లయం ఎదుట దర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మండలంలో రబీ సీజన్‌కు సంబంధించి రైతులు వేల ఎకరాల్లో పంటలు వేసినప్పటికీ హంద్రీనీవా అధికారులు డిసెంబర్ వరకే సాగునీరు విడుదల అని జారీ చేసిన జీవో చూస్తుంటే పంట చేతికందే వరకు నీళ్లు అందుతాయో లేదో అన్న నిస్సహాయత లో రైతులు ఉన్నారన్నారు.మండల రైతాంగానికి మంత్రి ఇచ్చిన హామీ మేరకే మార్చి చివరి వరకు రైతులకు హంద్రీనీవా నీటిని విడుదల చేయాలని అన్నారు.మండల నాయకులు మగ్బుల్. బడేసాబ్,సరోజ,అంథోనీ. నందు.రామ లక్ష్మన్న. నాగరాజు నాయకులు జనసైనికులు రైతులు. మహిళలు కార్యకర్తలుపాల్గొన్నారు.

జిల్లా సివిల్ సప్లై అధికారి ఎండిఎం అకస్మాత్తుగా తనిఖీ

విశాలాంధ్ర - మద్దికేర రూరల్ : మండలంలో జిల్లా సివిల్ సప్లై అధికారి ఎండిఎం అకస్మాత్తుగా తనిఖీలు చేయడం జరిగింది పరిషత్ ప్రాథమిక పాఠశాల డీపీఈ వీ నందు ఎండీఎం ను జిల్లా సివిల్ సప్లై అధికారి రాజా రఘువీర్ పరిశీలించడం జరిగినది. ప్రభుత్వం ద్వారా జగనన్న గోరుముద్ద రూపంలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్నం భోజన పథకం గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు అలాగే మధ్యాహ్నం భోజన పథకం మెనూ ఆధారంగా రోజువారి వివరాలు తెలుసుకొని ఆ స్కూల్ కి వెళ్ళగా అక్కడున్న విద్యార్థులు పరి శుభ్రత గాని భోజనం గురించి గానీ అన్ని సభ్యంగా ఉండడం వలన ప్రధానోపాధ్యాయుడు ఎం నాగరాజు ప్రత్యేకంగా శ్రద్ధ వహించుటను చూసి ఆనందం వ్యక్తపరిచారు.ప్రభుత్వం వారు అందించే పోర్టిఫైడ్ బియ్యం ను పరిశీలించారు. ఈ పరిశీలనలో మండల విద్యాధికారి ఏం రంగస్వామి మరియు మండల రెవెన్యూ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఈరన్న స్వామి హుండీ ఆదాయం కోటి

విశాలాంధ్ర - కౌతాళం రూరల్ : జిల్లాలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రాలో ఒక్కటిగా వెలు గుందుతున్న ఈరన్న స్వామి ఆదాయం కోటి రూపాయలు సమకూరినట్లు సహాయ కమిషనర్ వాణి అన్నారు. శుక్రవారం ఉదయం కాలక్షేప మండపంలో ఉండి లెక్కింపు కార్యక్రమం నిర్వ హించారు.హుండీ లెక్కింపులో1,02,99,628 ఆదాయం సమకూరగా15గ్రాముల బంగా రం,20.500 కేజీల వెండి స్వామివారికి భక్తులు సమర్పించుకున్నట్లు వివరించారు. హుండీ లెక్కింపులో దేవదాయ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు దేవల సిబ్బంది,అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

కంబళదిన్నెకు ఎస్ఎస్ ట్యాంకు మంజూరు

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల పరిధిలోని కంబళదిన్నె గ్రామ శివారుల్లో ఎస్ఎస్ ట్యాంకు నిర్మాణం చేపట్టేందుకు ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి సహకారంతో జలజీవన్ మిషన్ పథకం కింద రూ20.44 కోట్లు మంజూరైనట్లు ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ సాయికుమార్ తెలి పారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ప్రత్యేక చొరవ తో కంబళదిన్నెకు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును ప్రభుత్వం జీవో నంబర్ 918 ప్రకారం మంజూరు చేసిందన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా కంబళదిన్నెతోపాటు జాలవాడి, దొడ్డిమేకల, హెచ్ మురవణి , కంబదహాల్, కొత్త గొల్లలదొడ్డి, రాగిమాన్ దొడ్డి, మరో మూడు గ్రామాల ప్రజలకు రక్షిత మంచినీరు అందుతుందని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టును 2024, జూలై నాటికి పూర్తి చేస్తామని,త్వరలోదీని పనులకు సంబంధించి టెండర్ల ప్రక్రియ మొదలవుతుందన్నారు.

వాలంటీర్లు ప్రజలకు అందుబాటులో ఉండాలి

విశాలాంధ్ర - హొళగుంద : మండలంలోని వందవాగలి గ్రామ సచివా లయం వాలంటీర్లు ప్రజలకు అందుబాటులో ఉండాలని సచివాలయం సోషల్ వెల్ఫేర్ అధికారి రత్నాకుమారి కోరారు. వాలంటీర్లుగా ఎంపికైన హనుమంతు ఎంపిక పత్రాన్ని అందజేశారు ముఖ్యమంత్రి జగన్ ప్రజలు ఎలాంటి ఇబ్బంది పడకూడదు అంటూ వాలంటరీ వ్యవస్థను ప్రవేశపెట్టా రని 50ఇండ్లప్రజాసమస్యలను వాలంటీర్లు బాధ్యతయుతంగా ఉండి ప్రజా సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. అవినీతి రహిత పాలన అందిం చడానికి వాలంటీర్లు అహర్నిశలు కష్టపడటాలని కోరారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు లక్ష్మీకాంత్‌రెడ్డి, మెలిగిరి హుస్సేన్ పీరా, పాల్గొన్నారు.

వరి పంటలపై సస్యరక్షణ పద్దతులు పాటించాలి

విశాలాంధ్ర - నందవరం : వరి పంటలపై సస్టరక్షణ పద్ధతులు పాటిం

చాలి.జిల్లా ఏఓ వరలక్ష్మి అన్నారు. శుక్రవారం నందవరం మండ లం నది కైరవాణి గ్రామంలో పొలంబడి కార్యక్రమం ఏఓ స్రవంతి ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ పొలం బడి కార్యక్రమం ద్వారా నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చునని వరి లో నాణ్యమైన దిగులుబడులు సాదించాలన్నారు.రైతు భరోసా కేంద్రాల ద్వారా అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నానో యూరియా వాడకంపై రైతులు అవగాహన కల్పించాలనిరైతులకు మరి యుభూమికి లాభం జరుగుతుందని తెలిపారు.వారు మాట్లాడుతూ ఉద్యవ శాఖలపై అవగాహన కల్పించారు.రైతులు అశ్వగంధ ఎర్ర చందనం మొక్కలు కావాలని గ్రామ వవసాయ సలహా మండల మండల వారిని ఆదేశించారు. ఏపీఏ మహ్మద్ ఖాద్రి, కేంద్రం వ్యవసాయ అధికారులు శశిధర్, నాగలక్ష్మి కేవికే శాస్త్రవేత్త లక్షణ్, ఉద్యాన అధికారి శ్రీవాణి, వ్యవ సాయ విస్తరణ అధికారి సురేంద్ర గౌడు, గ్రామ రైతులు పాల్గోన్నారు.

ఏపీఓఎస్ఎస్‌లో ప్రవేశాలకు 30వరకు గడువు

విశాలాంధ్ర- కర్నూల్ సిటీ : ఏపీ ఓపెన్ స్కూల్స్ పదవ తరగతి, ఇంటర్ ప్రవేశాలకు నవంబర్ 30వరకు అపరాధ రుసుముతో గడువు పొడగిం చాలని ప్రభుత్వానికి విన్నవించామని, అందుకు అధికారులు సానుకూ లంగా ఉన్నారని ఆంధ్రప్రదేశ్ అన్ ఎయిడెడ్ ఓపెన్ స్కూల్స్ అండ్ కాలేజెస్ కోఆర్డినేటర్స్ అక్రిడేషన్ ఇనిస్టిట్యూట్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డి. అల్లా బకాష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 24వ తేదీ గుంటూరు శ్రీకృష్ణ జూని యర్ కళాశాలలో ఆల్ కోఆర్డిం టర్స్, కరస్పాండెంట్స్, సెక్రెటరీస్, ప్రిన్సిపల్స్ సమావేశం జరిగిందని, ఈ సమావేశంలో ఏ పీఓఎస్ఎస్‌లో ప్రవేశాలకు గడువు పొడిగించాలని కోరు తూ అందరూ ఏకాభిప్రాయం వ్యక్తం చేశారన్నారు. ఈ సమావేశానికి హాజరైన వారిలో మధు, ఆశీర్వాదం అను ఇరువురు మా అసోసియేషన్ నందు సభ్యులు కారని, మెజార్టీ సభ్యుల అభిప్రాయం ప్రకారం ప్రవేశా లకు ఈనెల 30వ తేదీ వరకు గడువు పొడిగించేందుకు ప్రభుత్వం సాను కూలతను వ్యక్తం చేసిందని ఆయన వెల్లడించారు.

భళా భళా వృషభాలు

విశాలాంధ్ర - దేవనకొండ రూరల్ : ఒక జత ఎద్దులు సాధారణంగా రెండు ఎకరాలు లేక మూడు ఎకరాల్లో వేరు శనగ విత్తనం వేయ డం సహజం. కానీ దేవనకొండ మండలం కప్పట్రాళ్ల కు చెందిన ఒక జతఎద్దులు గ్రామ సమీపంలో ఐదు గంటలలో 10ఎకరాల విస్తీర్ణంలో వేరు శనగ

విత్తనం వేసి భళా భళావృషభరాజ అనిపించాయి. కప్పట్రాళ్ల గ్రామానికి చెందిన బోయముని రంగయ్య అనే రైతు ఎద్దులు పొలంలో 10ఎకరాల విస్తీర్ణంలో ఉదయం 5:30 గంటల నుండి 10,30 గంటల వరకు వేరు శనగ విత్తనం వేశాయి. బోయ ముని రంగయ్య చిన్నప్పటి నుంచి మేలైన వృషభాలను పెంచుకుంటూ వ్యవసాయంలో దూసుకు పోతున్నాడు. ఈ దృశ్యాలను చూడదానికి చుట్టూ ప్రక్కల గ్రామాల రైతులు తండోప తండాలుగా తరలివచ్చారు. సాయంత్రం వృషభాలను ఊరేగించారు.

పండ్లతోటల పెంపకం దారులకు సూచనలు

విశాలాంధ్ర -వెల్దుర్తి : మండల పరిధిలోని బోయినపల్లి రామళ్లకోట గ్రామాలలో శు క్రవారం ఆర్టిక ల్చర్ మరియు ఎన్ఆర్ఈజీఎస్ మైక్రో ఇరిగేషన్ అమలు చేస్తున్న బొప్పాయి,



పొగాకు, మామిడి తోటలతో పాటు ఉల్లిగడ్డ నర్సరీలను జిల్లా కలెక్టర్ పి కోటేశ్వరరావు పరిశీలించారు.వీరి వెంట ఏపిఎం ఐపి పిడి ఉమాదేవి, ఆర్టికల్చర్ పిడి విజయ లక్ష్మి, ఎంపీడీవో శ్రీనివాస్,ఈఆర్‌డి. నరసింహు లు,డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్ కుమార్,మండలవ్యవసాయఅధికారిఅక్బర్ బాషా, ఎన్ఆర్ఈజీఎస్ పీఎంరాజునాయక్,వెలుగుఏపిఎంటీ. చంద్రశేఖర్‌లు పాల్గొన్నారు.

28న వేలంపాటలు, 29న హుండీ లెక్కింపు

విశాలాంధ్ర-మద్దికెర : మండల పరిధిలోని పెరవలి గ్రామంలో వెలిసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో ఈనెల 28 బహిరంగ వేలం పాట,29 హుండీ లెక్కింపు కార్యక్రమాలు నిర్వహిస్తున్న ట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. శు క్రవారం ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ 28న తలనీలాలు టెంకాయ లకు వేలంపాట నిర్వహిస్తున్నారని ఏ ప్రాంతం వారైనా ఈ వేలంపాట లో పాల్గొనవచ్చున్నారు. ఈ నెల 29న హుండీ లెక్కింపు నిర్వహిస్తున్నామని ఈ లెక్కింపులో భక్తాదులుసాంప్రదాయదుస్తులుధరించిపాల్గొనాలని తెలిపారు.